క్లుప్తంగా

బండ్లమ్మ ఆలయంలో పూజలు

పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బండ్లమ్మ వారి దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా అర్చనలు, అభిషేకాలు జరిపించి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై అమ్మవారి ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పసుపు, కుంకుమ, వేపాకులు కలిపిన నీటితో అమ్మవారి వాహనానికి వారబోసి హారతులిచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు.

గ్రామాల్లో పోలీసు కవాతు



వేమూరు: సార్వత్రిక ఎన్నికలకు భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌ఐ రాజశేఖర్ హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బాపట్ల ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక పోలీసులు స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్‌తో కలసి మండలంలోని చదలవాడ, కాకర్లమూడి, కుచ్చెళ్లపాడు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, బీఎస్ఎఫ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో వసంత నవరాత్రులు



అబ్బనగూడవలి(వేమూరు): వేమూరు మండలంలోని అబ్బనగూడవల్లి గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆది వారం వసంత నవరాత్రులు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని తిరుమల, తిరుపతి దేవస్థానములు, హిందు ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ అధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 16వరకు ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఉపన్యాసకులు కూచిబొట్ల శ్రీనివాస శర్మ తెలిపారు. కార్యక్రమంలో బూర్లె అరుణ కుమారి, దేవాలయం కమిటీ సభ్యులు బొందలపాటి కోటి నాగయ్య, తిరుమల శెట్టి వీర మోహనరావు, కొండూరు శ్రీనివాసరావు, భూపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం జగన్‌పై దాడికి చంద్రబాబు, లోకేష్‌లే కారణం'

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గణేష్



చెరుకుపల్లి: జననేత జగనన్నపై జరిగిన దాడికి చంద్రబాబు, లోకేష్ ప్రసంగాలే కారణమని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లిలోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కార్యకర్తలపై ఎన్ని కేసులు ఉంటే అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తామని పదే పదే లోకేష్ తన ప్రసంగాలతో పచ్చమూక కార్యకర్తలను రెచ్చగొట్టి ఉసిగొలిపారన్నారు. ఎన్నికల సభల్లో చంద్రబాబు పదేపదే 'ఫ్యాన్ రెక్కలను విరగ్గొట్టండి.. చేతికందిన వస్తువులు విసిరి అడ్డుకోండి' నేనున్నానంటూ చేసిన ప్రసంగాలే జగనన్నపై రాళ్లదాడికి కారణమన్నారు. దాడికి కారకులైన నిందితులపై చర్యలు తీసుకోవటంతో పాటు వారిని ఉసిగొలిపిన చంద్రబాబు, లోకేష్‌లపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

చెరుకుపల్లి: ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని స్థానిక ఎస్సై వై సురేష్ అన్నారు. మండలంలోని చెరుకుపల్లి, గుళ్లపల్లి గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక పోలీస్ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. అనంతరం బీఎస్ఎఫ్ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి పాశవిక చర్య

వేమూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాళ్లతో చేసిన దాడిని ఖండిస్తూ వైఎస్సార్ సీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. వేమూరు బస్టాండ్ సెంటరులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఆదివారం నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబరు తలతోటి సువర్ణరావు, దున్నా మేరీ సుబాబు, దాసరి ముత్తయ్య, వేమూరు అనిల్, తలతోటి జిగిన్‌బాబు, గుమ్మడి దానియేలు, ఎలిచర్ల దేవదానం, బొల్లెదు గోపి , చిలకా సుబ్బారావు, వేమూరి షారాబంది, పిల్లి శ్యామ్‌బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల బాటలో పయనిద్దాం

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి
- వాడవాడలా బాబాసాహేబ్ జయంతి వేడుకలు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఈవూరి



భట్టిప్రోలులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, పార్టీ నాయకులు

భట్టిప్రోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఆయన తన సోదరుడు వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌బాబు కుమారుడు శ్రీ తేజస్‌తో కలసి భట్టిప్రోలులో పర్యటించారు. గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమృతపాణి మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు, సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతూ వారిలో సాంఘిక, రాజకీయ విద్యా చైతన్యాన్ని రగిలించిన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు.ఆయన ఆశయాల బాటలో యువతరం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాలలో భట్టిప్రోలు సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, మాజీ జెడ్పీటీసీ బండారు శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, పంచాయతీ వార్డు సభ్యులు పెరికల శ్యామ్, అబ్దుల్ కరీమ్, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నాయకులు వేల్పూరి చిన్నారి, కుందేటి రమేష్, దారా చెన్నయ్య, మద్దుల గిరిధర్, అబ్దుల్లా బేగ్, తలకొల యలమంద, జాలాది దయమ్మ, గాడల్లి దాసు, పీఎస్సార్ ప్రసాద్, ఎస్. మనోహర్, అబ్దుల్లా బేగ్, షర్ఫుద్దీన్, డి. నాగమల్లేశ్వరరావు, టి.బాలాజీ పాల్గొన్నారు.

భట్టిప్రోలు మండలం పల్లెకోనలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ బొల్లెద్దు రాజమ్మ ప్రతాప్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, ఆళ్లమూడి, రాచూరు సర్పంచులు పెద్దిశెట్టి రాంబాబు, జయవరపు రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు. వెల్లటూరులో మాజీ సర్పంచ్ చౌటూరి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు దారావత్ కుమారీభాయి, వైఎస్సార్ సీపీ నాయకులు జస్వంత్‌రాజ్, చౌటూరు రవీంద్ర పాల్గొన్నారు. ఓలేరు, వెంకట్రాజునగర్, ఐలవరం, సూరేపల్లి, పెసర్లంక, చింతమోటు తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీల పరిధిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించి గ్రామ సభలు జరిపారు.

మహోన్నత వ్యక్తి అంబేడ్కర్

భట్టిప్రోలు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని తహసీల్దార్ ఐ. మునిలక్ష్మి పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భట్టిప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఆర్ఐ శివరామకృష్ణ, సర్వేయర్ బొర్రా శ్రీనివాసరావు, వీఆర్వోలు, తహసీల్దార్ కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి చిన్నారులతో కలసి ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వామపక్షాలు బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూరగ సుబ్బారావు అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ గోపి, నిజాంపట్నం ఏడుకొండలు, నాయకులు జి.సుధాకర్, ఎం.బాలాజీ, ఎం.సత్యన్నారాయణ పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అంబేడ్కర్ బహుజన సేవాసమితి అధ్యక్షులు కంచర్ల అవినాష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు మండే విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కోమలి గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, వైస్ ఎంపీపీ చేబ్రోలు కృపానందం, ఆనంద్‌మోహన్, బాబూరావు, అన్నపురెడ్డి సుబ్బారెడ్డి, మద్దాల డేవిడ్, మోదుగుల శంకర్‌రెడ్డి, కాంతారావు ఉన్నారు.

అంబేడ్కర్ సేవలు అజరామరం

రేపల్లె రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని రేపల్లె నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో బాబాసాహేబ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

అంటరానితనం నిర్మూలనతో పాటు సమ సమాజ స్థాపనకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన సేవలు అజరామరమని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా విద్యాభ్యాసం పూర్తి చేసి న్యాయవాద వృత్తి చేపట్టారన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు, కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో

పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, నాయకులు వై.కిషోర్, ఆశీర్వాదం, చిట్టిబాబు, లక్ష్మణరావు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రేపల్లె నియోజకవర్గ అభ్యర్థి దోవా రమేష్ రాంజీ పాల్గొన్నారు.

వేమూరు: వేమూరు మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొల్లిశెట్టి ప్రభాకరావు, దున్నా మేరీసుబాబు, కోఆప్షన్ మెంబరు తలతోటి సువర్ణరావు, గ్రామ సర్పంచ్ సజ్జా లక్ష్మీ తిరుతమ్మ, తలతోటి జిగిన్‌బాబు, ఉప సర్పంచ్ తలతోటి ప్రదీప్, గుమ్మడి దానియేలు పాల్గొన్నారు.

వాడ వాడలా అంబేడ్కర్ జయంతి

చెరుకుపల్లి: అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉండాలనే దూర దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రేపల్లె నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ పేర్కొన్నారు. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా గుళ్లపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అంబేడ్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మండల పరిధిలోని సచివాలయాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అంబేడ్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వివిధ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యువకులు పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు.

వాడవాడలా అంబేడ్కర్‌కు నివాళులు

కర్లపాలెం: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వలన అన్ని వర్గాల వారికి సమానత్వం లభించిందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా కర్లపాలెం సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి కోన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే సీఎం జగన్ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కోన వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, నాయకులు ఆసిఫ్ అలీ, తాజ్, జయభారత్‌రెడ్డి, మనోహర్, ధర్మేంద్ర తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ యువజన సేవా సమాఖ్య ఆధ్వర్యంలో కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ యారం వనజ, అంబేడ్కర్ యువజన సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షుడు మందపాటి పరమానందకుమార్, అధ్యక్షుడు పేరలి ధనుంజయ్, సమాజ సేవకులు మోపర్తి జాన్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ కలలను సాకారం చేద్దాం

ఎమ్మెల్యే కోన రఘుపతి



అంబేడ్కర్ జయంతి సందర్భంగా ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టిన ఎమ్మెల్యే కోన

బాపట్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోదామని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపునిచ్చారు. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గంలో ఆయన జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి ద్విచక్ర వాహనంపై పట్టణంలో ప్రదర్శనలో పాల్గొన్నారు. మూర్తిరక్షణ నగర్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించి అక్కడ నుంచి చీలురోడ్డు మీదుగా అంబేడ్కర్ సర్కిల్, రైల్వే స్టేషన్ వద్ద ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రఘుపతి మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం అంబేడ్కర్ అందించిన ఫలాలేనని చెప్పారు. రిజర్వేషన్లు అందిస్తేనే కొన్ని వర్గాలు ఆర్థిక సమానత్వం పొందుతారని రాజ్యాంగంలో ఆనాడే లిఖించటం ఎంతో గొప్ప విషయంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, నాయకులు వడ్డిముక్కల డేవిడ్, గవిని కృష్ణమూర్తి, చింతల రాజశేఖర్, పిల్లి శేఖర్, నర్రావుల వెంట్రావు, జోగి రాజా, అడే చందు, కటికల యోహోషువా, స్టాలిన్, కెనడీ, ఆట్ల ప్రసాదరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, బుల్లిరెడ్డి ఉన్నారు.

అంబేడ్కర్ ఆలోచనా దృక్పథాన్ని అలవర్చుకోండి

వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. శ్రీనివాసరావు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దాక్టరు వి.శ్రీనివాసరావు

బాపట్ల: విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని చాటడమే కాక దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి ఆ విద్య ద్వారా భారత సామాజిక ఆర్థిక న్యాయ వికాసానికి జీవితాంతం కృషిచేసిన భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ జీవితం విద్యార్థి లోకానికి ఆదర్శనీయమని బాపట్ల వ్యవసాయ అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు అన్నారు. లండన్‌లో న్యాయశాఖ విద్యను అభ్యసించి భారత రాజ్యాంగ కమిటీ అధ్యక్షుడిగా భారతదేశ రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారని, సమాజాన్ని పట్టి పీడిస్తున్న అంటరాని వ్యవస్థ నిర్మూలనకై కృషిచేసి దళితుల సామాజిక స్వేచ్ఛను సమర్థించారన్నారు. అణగారిన వర్గాలకు అలంబనగా బహిష్కృత్ హితకారిణి సభను ఏర్పాటు చేశారని, ప్రత్యేకంగా మహిళలకు విస్తృత ఆర్థిక మరియు సామాజిక హక్కుల కోసం పరితపించారని పేర్కొన్నారు. తన ఇంటిలోనే 50వేల పుస్తకాలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి ఇంట్లోనూ ప్రతి విద్యార్థి ఒక గ్రంథాలయాన్ని రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. కే.రాధిక, డా.ఎస్. ప్రతిభ శ్రీ, డా.ఏ.విజయ గోపాల్, బోధన మరియు బోధనేతర సిబ్బంది దితరులు పాల్గొన్నారు.



వేమూరులో నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కర్లపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోన



రేపల్లెలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి



భట్టిప్రోలులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది



భట్టిప్రోలు పోలీస్‌స్టేషన్‌లో చిన్నారులతో నివాళి అర్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు



పిట్టలవానిపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



కోమలిలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



రేపల్లెలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ రాధాకృష్ణ మూర్తి, పార్టీ శ్రేణులు

అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

బాపట్ల అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వరరావు



అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బాపట్లటౌన్: అగ్ని ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అగ్నిమాపక అధికారి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. అగ్ని ప్రమాద వారోత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్నిమాపకశాఖ కార్యాలయం నుంచి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రియల్ 14 నుంచి 20వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని వీజీఆర్ఎం కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వలన ఎంతో విలువైన నగదు, ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించే ప్రమాదం ఉంటుందన్నారు. వాటిని నివారించేందుకు అగ్నిమాపక సిబ్బందితో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు చైతన్య వంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు వంట సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీజీఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి అమానుషం



రేపల్లెలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రేపల్లె రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలా ఓటమి తప్పదని నిజం గ్రహించిన చంద్రబాబు తన రౌడీమూకతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడులకు పాల్పడటం హేయమైన చర్యని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. సీఎం జగన్‌పై దాడికి నిరసనగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని తాలూకా సెంటరులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా వైఎస్సార్ సీపీ నాయకులు మోకాళ్ల దండవేసి ఆదివారం నిరసన తెలిపారు. 'మేమంతా సిద్ధం' సభకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే చంద్రబాబు అండ్ పచ్చమూక బ్యాచ్ పాశవిక చర్యలకు పాల్పడుతున్నారన్నారు. జనాదరణ కలిగిన జగనన్నపై జరిగిన దాడిని దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఖండిస్తుంటే పచ్చబ్యాచ్ సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేయటం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. 'చంద్రబాబు, పవన్, పురంధేశ్వరి డౌన్‌డౌన్... దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి' అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, అల్లం శెట్టి శ్రీనివాసరావు, యలమనేని కిషోర్, షేక్ లియాకత్‌భాషా, చందోలు దేవదాసు, పట్టెం శ్రీనివాసరావు, ఆలా రాజపాల్ చిత్రాల ఒబేదు తదితరులు ఉన్నారు.

'సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య'

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి



మాట్లాడుతున్న డాక్టర్ వరికూటి అమృతపాణి

భట్టిప్రోలు: అధికార దాహం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు రాళ్లతో దాడి చేయించడం నీచమైన సంస్కృతి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి అన్నారు. అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఆదివారం ఆయన భట్టిప్రోలు విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు బండారు శ్రీనివాసరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ, జనసేన నాయకులు నోటికి అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. జగన్ ఏనాడూ ఏ పార్టీ నాయకుడ్ని ఉద్దేశించి అంతు చూస్తాం అంటూ నోరు పారేసుకోలేదని అన్నారు. జగన్‌కు ఊహించని రీతిలో ప్రజల నుంచి ఈ స్థాయిలో మద్దతు రావడంతో జీర్ణించుకోలేని టీడీపీ ఈ నీచానికి దిగజారిందని అన్నారు. ఇటీవలే జగన్‌ని ఏమి చేస్తానో మీకు చూపిస్తా అంటూ చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. జగన్‌పై హత్యాయత్నం చేస్తే ఎన్నటికీ రాజకీయాల్లో మనుగడ సాగించలేరని అన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి అశోక్‌బాబు తనయుడు శ్రీ తేజస్, మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, పంచాయతీ వార్డు సభ్యులు పెరికల శ్యామ్, అబ్దుల్ కరీమ్, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నాయకులు వేల్పూరి చిన్నారి,మోటూరి చంద్రశేఖర్, పడమట శ్రీనివాసరావు, మద్దుల గిరిధర్, కుందేటి రమేష్, దాసరి గోపాలరావు, అబ్దుల్లా బేగ్, తలకొల యలమంద, ఎస్. మనోహర్ పాల్గొన్నారు.

దాడికి పాల్పడ్డ బాధ్యులను శిక్షించాలి

ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యయత్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి డిమాండ్ చేశారు. కోన ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. నల్లబ్యాడ్జీలతో రోడ్డుపై కూర్చొని నిరసన తెలియజేశారు. సీఎం జగన్‌కు ఉన్న ప్రజాబలాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయని కోన చెప్పారు. దాడికి పాల్పడిన వారిని కుట్రకు కారణమైనవారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, కాగిత సుధీర్‌బాబు, చేజర్ల నారాయణరెడ్డి, చింతల రాజశేఖర్, వడ్డిముక్కల డేవిడ్, జోగి రాజా,అడే చందు,నర్రావుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



పల్లెపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ గణేష్

నిజాంపట్నం: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పల్లెపాలెం, చంద్రమౌళినగర్, గుణంతిప్ప గ్రామాలలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటమే కాకుండా అభివృద్ధిని సైతం కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కోవిడ్ విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపీటీసీ మోపిదేవి హరనాథ్‌బాబు, డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, డాక్టర్ ఈవూరు కేశవతి, డాక్టర్ సృజన్, సర్పంచ్ కౌంతి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో వరికూటి ఎన్నికల ప్రచారం



యడ్లపల్లి(చుండూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు దగ్గరవుతుండటం ఓర్వలేక తెలుగుదేశం నాయకులు ఆయనకు కీడు చేసేందుకు కుట్ర పన్నారని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. యడ్లపల్లి గ్రామంలో సీఎం జగన్‌పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ మళ్లీ ఓడి పోతుందనే భయంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హత్య చేసేందుకు రాళ్ల దాడి చేశారన్నారు. సర్పంచ్ షేక్ ముంతాజ్, జెడ్పీటీసీ దాట్ల సౌజన్య, ఎంపీపీ జాలాది రూబేను, మండల పార్టీ అధ్యక్షుడు అనపురెడ్డి రాఘురామి రెడ్డి, గాదె శివరామ కృష్ణా రెడ్డి, భట్టిప్రోలు ఎంపీపీ లలిత కుమారి, జెడ్పీటీసీ షేక్ సిరాయిజ్, కొండ శివ ప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు వుయ్యూరి అప్పి రెడ్డి, వుయ్యూరి సుబ్బారెడ్డి, మంచికలపూడి దాసు, పందిపాటి ఏసు, సునీత, సురేష్, ఎంపీటీసీ నల్లమోతు ప్రసన్న కుమారి పాల్గొన్నారు.